
24-10-87

శ్రీరస్తు.

# హిందువు - జగద్గురువు

## హిందూమతము - ప్రత్యక్ష దైవము




రచయిత :

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి ప్రియ శిష్యుడు

ఉభయ భాషా ప్రవీణ

లింగాల సూర్యనారాయణ,

దువ్వ దేవస్థాన పండితుడు.


★


ప్రకాశకులు :

శ్రీ ఇందుకూరి వెంకటగోపాలకృష్ణంరాజుగారు

B. A., LL. B.,

అడ్వకేటు - కొవ్వూరు.



అన్నిహక్కులు రచయితవి.


మూల్యం : నిశ్చలభక్తి


Scanned with CamScanner

# విజ్ఞప్తి.

పశ్చిమగోదావరిజిల్లా, తణుకు తాలూకా, దువ్వ గ్రామము రామాయణకాలమునుండియు దూర్వాసమహర్షి తపశ్శక్తిచే పవిత్రక్షేత్రమై యున్నది. దువ్వగ్రామమును మొగలితుర్తి సంస్థానాధీశ్వరులైన శ్రీ కలిదిండి వంశీయ క్షత్రియులు క్రీ॥ శ॥ 1585 సం॥రం నుండి క్రీ॥ శ॥ 1857 సం॥రం వఱకున్నూ, 272 సం॥ రములు ప్రజారంజకముగా పాలించియున్నారు. ఈ గ్రామమందలి దేవస్థానములను ఆగమ శాస్త్ర బద్ధముగా పోషించి యున్నట్లు ఇచ్చటగల దేవాలయ శాసనములు తెల్పుచున్నవి.

శ్రీ ఇందుకూరి క్షత్రియ వంశీయులకు మూలపురుషుడైన శ్రీ రామచంద్రరాజుగారు హైదరాబాదు స్టేటులోగల "ఇందుకూరు" గ్రామమునుండి వచ్చి దువ్వలో స్థిర నివాసాదులు ఏర్పరచుకొన్నట్లు వారి వంశవృక్ష చరిత్ర వలన తెలియుచున్నది.

ఈ రాజవంశమునకు చెందిన శ్రీ ఇందుకూరి నరసింహ రాజుగారికిని శ్రీమతి రాజమ్మగారికిని వెంకటగోపాలకృష్ణం రాజుగారు పుత్రరత్నమై జన్మించిరి. బాల్యమునుండియు దైవభక్తి, మాతృభక్తి, పితృభక్తి, శాంతము సహజసిద్ధమయ్యెను. వీరు గావించు పరోపకారములు బాహ్యాడంబ

రములుగా నుండవు. ఉన్నతవిద్య నభ్యసించి B. A. LL. B. పట్టము నంది పశ్చిమ గోదావరిజిల్లా. కొవ్వూరులో న్యాయ వాదిగా ప్రసిద్ధి గాంచియున్నారు. నేను రచించిన "హిందువు – జగద్గురువు" అను పుస్తకమును వెలుగులోనికి తెచ్చుటకై నాకు మిక్కిలి ప్రోత్సాహమును ఇచ్చి ముద్రింపించి యున్నారు. హిందూ మతస్థాపకుడైన శ్రీ మహా విష్ణువు శ్రీ నరసింహరాజుగారికిని, రాజమ్మగారికిని ఆత్మ శాంతి కలుగజేయుచు శ్రీ వెంకటగోపాలకృష్ణంరాజుగారి కుటుంబమును, వారి పరివారమును సర్వదా రక్షించుచుండుగాక.

ఈ పుస్తకమును సమీక్షించి హిందూమతప్రాశస్త్యమును సర్వజనరంజకముగా వ్రాసియిచ్చిన శ్రీ మునుకుట్ల శేషాద్రిశాస్త్రికి నా శుభాశీస్సులు.

నా రచనలను ఎప్పటికప్పుడు సకాలములో సర్వాంగ సుందరంగా ముద్రించియిచ్చుచున్న తణుకు శ్రీ వేంకటేశ్వర ప్రెస్సువారు ప్రశంసనీయులు.

ఇట్లు,

లింగాల సూర్యనారాయణ.

## కృతిభర్తకు శుభాకాంక్షలు.

మ॥ హరినామ స్మరణంబు, భక్తియును, బ్రహ్మానంద
చిత్తంబు, శ్రీ
ధరు పాదార్చన, తత్త్వ చింతనము, ఆత్మానాత్మ
భేదంబు, స
ద్గురు బోధామృత పానశీలతయు, వాగ్గుంఫమ్ము
సన్నైర్మల్యతిని సం
సరణంబందున కీర్తి గాంచుమయ, కృష్ణంరాజ
భూపాగ్రణీ॥

గీ॥ తల్లి దండ్రుల కీర్తిని ధరణి నిల్పి
హిందు ధర్మమ్ము పోషింప ముందు నడచి
జనుల మన్ననలందుచు సంతసమున
రాజఠీవిగ వర్ధిల్లు రాజవర్య॥

యమ్. యస్. శాస్త్రి,
ఇంజనీరు.
ఇండియన్ స్పేస్ రీసెర్చి ఆర్గనైజేషన్,
త్రివేంద్రం (కేరళ)

త్రివేంద్రం.
30-11-1981.

ఆర్యులారా!

"హిందువు - జగద్గురువు" అను పుస్తకమును ఆమూలాగ్రము చూచితిని. మత ప్రతిపాదితములైన విషయములను అనుభవములోనికి తెచ్చుకొనుటకు మూలసూత్రముల నిజోద్దేశమును కనుగొనుట ఎంతేని అవసరము. ఈచిన్ని పుస్తకమున హిందూ మతమందు అంతర్లీనమై యున్న యదార్థమైన విలువలను ఈవలికి తీసి చూపించగల యొక విశిష్టమైన భావసంపుటి - చాలమంది మున్నెరుగనిది - కాన్పించుచున్నది. ఇంతదనుక ఈరీతిని విశ్లేషించి, తగు రీతిని ప్రాశస్త్యమును చర్చించి సోదాహరణముగ తార్కికవాదముల నొప్పింప సామర్థ్యముగల రచనలు అరుదుగవచ్చిన వనవచ్చును. కావున ఈ రచన హిందువులకు, హిందూ మతమునుగూర్చి తెలియగోరిన మతేతరులకు గొప్పగ నుపయోగపడు ననుటలో సందేహములేదు. హిందూమత పునరుద్ధరణకై యీ రచన చేసిన గ్రంథకర్తకు ధన్యవాదములు.

భవదీయుడు,

మునుకుట్ల శేషాద్రిశాస్త్రి.

Scanned with CamScanner

# హిందువు - జగద్గురువు.

## హిందువు అనగా శ్రీమహావిష్ణువు

శ్లో॥ హిందుర్హిందూశ్చ ప్రసిద్ధా । దుష్టానాంచ విధామర్షణే
రూపశాలిని దైత్యారా । రాజ్ఞ యోగి జనేపిచా॥
(అద్భుతకోశము)

### శ్లోకార్ధము.

హిందుశబ్దము ప్రసిద్ధా = ప్రసిద్ధియందును
దుష్టానాంచ విధమర్షణే = దుష్ట సంహారమునందును
దైత్యారా = రాక్షసాంతకుడగు శ్రీమహావిష్ణువునందును
రాజ్ఞి = ప్రభువునందును
యోగి జనేపిచ = యోగి పుంగవునియందును వర్తించును.

శ్లో॥ దైత్యారిః పుండరీకాక్షో గోవిందో
గరుడధ్వజః॥ అమరకోశము.

శ్లో॥ హీనంచ దూషయత్యేవ హిందురిత్యు
చ్యతే ప్రియే॥ మేరుతంత్రము.

హీనమైనదానిని దూషించువాడు హిందువు అని పార్వతితో శంకరుడు చెప్పుచున్నాడు.

శ్లో॥ హిమాలయం సమారభ్య యావదిందు సరోవరం
తం దేవ నిర్మితం దేశం హిందూస్థానం ప్రచక్షతే॥
బృహస్పతి ఆగమము.

Scanned with CamScanner

హిమాలయ పర్వతములు మొదలుకొని కన్యా కుమారి వఱకును గల ప్రదేశము దేవతలచే నిర్మింపబడినదై హిందూ దేశముగా వ్యవహరింపబడుచున్నది.

శ్లో॥ అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా
హిమాలయో నామ నగాధి రాజః కాళిదాసు.

భారత దేశమునకు ఉత్తర దిక్కున దేవతలు నివసించు పర్వతరాజైన హిమాలయము గలదు.

హిందువు అనగా శ్రీమహావిష్ణువు. సృష్ట్యాదియందు మహావిష్ణువు సూర్యునికి యోగవిద్యను ఉపదేశించెను.

శ్లో॥ ఇమం వివస్వతే యోగం
ప్రోక్తవా నహ మవ్యయం
వివస్వాన్ మనవే ప్రాహ
మను రిక్ష్వాకవేఽ బ్రవీత్
ఏవం పరాంప్రాప్తం
ఇమం రాజర్షయో విదుః॥
భగవద్గీత. అ. 1

విష్ణువు సూర్యునకును, సూర్యుడు మనువునకును, మనువు ఇక్ష్వాకునకును, ఇక్ష్వాకునుండి రాజర్షులకును యోగ విద్య లభించినది. మనకు ప్రత్యక్ష దైవము సూర్యుడు. సూర్య సిద్ధాంతముబట్టి సూర్యుడు పుట్టి 195 కోట్ల సంవత్సరము లైనది. అనగా హిందూమతము పుట్టి 195 కోట్ల సం॥ లైనది. సూర్యుడు తేజో మండలముతో ప్రకాశించు నారాయణుడు.

సూర్యధ్యానము గమనింపుడు:

శ్లో॥ ధ్యేయస్సదా సవితృ మండల మధ్యవర్తీ
నారాయణః సరసిజాసన సన్నివిష్టః
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయ వపుః ధృత శంఖ చక్రః॥

శ్రీమన్నారాయణుడు పద్మాసనముపై కూర్చుండి భుజకీర్తులతోను, మకరకుండలములతోను, రత్నహారముల తోను, శంఖ చక్రములతోను, సువర్ణ దేహముతోను ప్రకాశించుచుండును. అట్టి నారాయణుడు తేజో మండలముతో కర్మసాక్షియై యున్నాడు.

"కర్మసాక్షీ జగచ్చక్షుః" అమరకోశము.

సూర్యుని సహస్ర కిరణములలో ఏడవ కిరణ ప్రసారం హిందూ దేశముపై ఎక్కువగా ప్రసరించు చుండుటచే హిందూ దేశమునందు అవతారములు వచ్చినవి. తల్లి గర్భముతో సంబంధము లేకుండగ ధర్మరక్షణకై వచ్చిన దివ్యపురుషులను అవతారము లందురు.

హిందూ దేశమున ముఖ్యమైన మతములు మూడు :-

1 హిందూమతము. 2 క్రీస్తుమతము

3 మహమ్మదీయ మతము.

1 హిందూ మత స్థాపకుడు శ్రీమహావిష్ణువు.

౩ క్రైస్తవ మతస్థాపకుడు ఏసుక్రీస్తు భగవంతుని కొడుకు.

౪ మహమ్మదీయ మతస్థాపకుడు మహమ్మదు వారు
భగవంతునిభక్తుడు.

క్రీ|| శ|| 1981 సం|| రం నాటికి ఈ మతములు పుట్టిన కాలము.

హిందూమతము - 195,41,57,081 సం|| రములు
క్రీస్తుమతము :- 1981 సంవత్సరములు
మహమ్మదీయ మతము - 1391 సం|| రములు

హిందూమత ప్రచారకుడైన సూర్యుడు గాయత్రీ స్వరూపుడు. గాయత్రి మంత్రార్థము వినుడు

తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య
ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ||

పదవిభాగము :-

తత్ + | సవితుః + | వరేణ్యం | భర్గః | దేవస్య | ధీమహి | ధియః | యః | నః ప్రచోదయాత్ |

## అర్థము

యః = ఏసూర్యుడు | నః = మనయొక్క | ధియః అంతఃకరణ ప్రవృత్తులను | ప్రచోదయాత్ = ప్రేరణ చేయునో | దేవస్య = భగవంతుడైన | సవితుః = ఆ సూర్యునియొక్క | తత్ = ఆ | వరేణ్యం = శ్రేష్ఠమైన| భర్గః = తేజస్సును | ధీమహి = ధ్యానము చేయుదుము.

Scanned with CamScanner

సూర్యకిరణములయందు పరాశక్తియగు గాయత్రి దేవి ఆవహించి యుండును. జగత్తు అంతయు పరమాణువుల కూడిక. ప్రతి పరమాణువునందును అనుకూల ప్రతికూల శక్తులు రెండు ఇమిడియుండును. సూర్యుడు తన కిరణముల ద్వారా ప్రతి పరమాణువునందును విద్యుత్తును ప్రవహింపజేసి పరాశక్తితో సృష్టిని నడపుచుండును. పీఠాధిపతులు పరాశక్తిని పూజించుటకు కారణమిదియే.

సూర్యుడు భూమండలమునకు 9 కోట్ల 70 లక్షల మైళ్ళ దూరమందున్నాడు. సూర్యుని నుండి కిరణములు భూమండలమును చేరుటకు 8 నిమిషముల 18 సెకండ్లుకాలము పట్టును. సూర్యకిరణ ప్రసారవేగము ప్రతి సెకనుకు మూడు లక్షల కిలోమీటర్లు.

హిందూమత స్థాపకుడైన శ్రీ మహావిష్ణువుయొక్క అవతారములు - కాలములు.

1. మత్స్యావతారము :- చైత్ర శుద్ధ తదియ పగలు అపరాహ్నము దాటినతర్వాత.

2 కూర్మావతారము :- వైశాఖ శుద్ధ పూర్ణిమ- సాయంకాలము.

3. వరాహావతారము :- భాద్రపద శుద్ధ తదియ పగలు అపరాహ్నము దాటినతర్వాత.

4. నృసింహావతారము :- వైశాఖ శుద్ధ త్రయోదశి - సాయంకాలము.

5. వామనావతారము :- భాద్రపద శుద్ధ ద్వాదశి మధ్యాహ్నము.

6. పరశురామావతారము :- వైశాఖ శుద్ధ తదియ మధ్యాహ్నము.

7. శ్రీ రామావతారము :- చైత్ర శుద్ధ నవమి - మధ్యాహ్నము.

8. శ్రీ కృష్ణావతారము :- శ్రావణ బహుళ అష్టమి అర్ధరాత్రి.

9. బుద్ధావతారము :- ఆశ్వయుజ శుద్ధ దశమి - సాయంకాలము.

10 కల్క్యవతారము :- శ్రావణ శుద్ధ షష్ఠి - సాయంకాలము.

రామకృష్ణావతారములు పురుటింటిలోనే తల్లులకు సాక్షాత్కరించి, విశ్వరూపముచూపి సర్వాలంకార భూషితులై దివ్యజ్ఞానముపదేశించి తల్లిగర్భములతో సంబంధము లేదని ఋజువుచేసిరి. తక్కిన యవతారములు మాతృగర్భముతో సంబంధములేనివే.

శ్లో॥ ఇతిహాస పురాణాభ్యాం వేదాంతార్థః ప్రకాశ్యతే॥

భాగవతమునకు - శ్రీధరీయవ్యాఖ్య ఇతిహాసములకును, పురాణములకును, బాహ్యార్థములు ప్రధానములు గావు. వేదాంతార్థమే ముఖ్యము.

శ్లో॥ "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే"

అను గీతా వాక్యమునకు శ్రీ. యవతారములు సాక్ష్యములు.

మనకు పరమ గురువు అయిన మనువు చెప్పిన విషయ మును గమనింపుడు.

శ్లో॥ ఏతద్దేశ ప్రసూతస్య
సకాశాదగ్ర జన్మనః
స్వంస్వం చరిత్రం శిక్షేరన్
పృథివ్యాం సర్వమానవాః॥

మను ధర్మశాస్త్రము, 2 అ 20 శ్లో.

విదేశీయులెల్లగును భారతీయులనుండియే తమ తమ చరిత్రలను నేర్చుకొని యుండిరి. అని పై శ్లోకమునకర్థము.

ప్రొఫెసర్ మాక్సుముల్లరు, ఫ్రాన్సు దేశస్థుడైన వాల్టేయర్, జర్మను దేశస్థుడైన గేటే, క్రీ॥ శ॥ 1905 సం॥రంలో మద్రాసు గవర్నరుగా పనిచేసిన లార్డు - ఏంపధిల్, మొద దగు విదేశీయులు. ప్రపంచ విజ్ఞానమునకు భారతదేశ సంస్కృతియే మూలమని ఉద్ఘాటించియున్నారు.

మానవుని భౌతిక జీవనమునుండియు, ప్రాపంచిక విషయ లోలత్వమునుండియు, అరిషడ్వర్గ ప్రలోభము నుండియు, తప్పించి అతని దృష్టిని ఆధ్యాత్మిక చింతనవైపు

మరల్చేసాధనమే మతము. మతముతో బాటు నాగరకత, సంగీత సాహిత్యములు. వేషభాషలు, సంఘ జీవితము, శిల్పము, దేవాలయ నిర్మాణము ముడిపడియుండును.

ఆదిమానవుల పుట్టుక హిందూదేశములో గంగానది యొక్క ఉపనదియైన దేవికానదియొడ్డున జరిగెను:

మార్కండేయుడు ధర్మరాజుతో ఇట్లు నుడివియున్నాడు.

శ్లో॥ అథగచ్ఛేత రాజేంద్ర
దేవికాం లోకవిశ్రుతాం
ప్రసూతిర్యత్ర విప్రాణాం
శ్రూయతే భరతర్షభ॥

వ్యాసభారతము - అరణ్యపర్వము - తీర్థయాత్రా ప్రకరణము.

అర్థము

విప్రాణాం = బ్రాహ్మణాదిజాతీనాం । ప్రసూతిః = పుట్టుక యత్రశ్రూయతే=ఎచటకల్గెనో । లోకవిశ్రుతాం దేవికాం= లోకములో ప్రసిద్ధిపొందిన దేవికానదినిగూర్చి । గచ్ఛేతః= నడువుము॥

ఇచ్చటగల విప్రశబ్దమునకు అర్థము.
విప్రాః = విశేషేణ పాపేభ్యః ఆత్మానం పరం రక్షంతి ఇతి విప్రాః ॥ ఆర్యాః ।

విశేషమైన తపశ్శక్తిచే ఇతరులయొక్కయు, తమ యొక్కయు, పాపములు పోగొట్టువారు ఆర్యులు.

శ్లో॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టం
గుణకర్మ విభాగశః ।

గుణకర్మలనుబట్టి ఆర్యులు నాల్గు జాతులుగా ఏర్పడిరి. ఉత్పత్తి చేయువారు, రవాణాచేయువారు, పరిపాలించువారు బోధచేయువారు.

చాతుర్వర్ణ్యవ్యవస్థ భగవత్సృష్టమై ప్రకృతిలోనే ఉండుటవలన దానిని తీసివేయుటకు ఎంత ప్రయత్నించినను అదిపోవునదికాదు.

ఈ క్రింది విషయములు శ్రీ గాయత్రీ పీఠాధిపతులు శ్రీవిద్యాశంకర భారతీ స్వాములవారు (కృష్ణాజిల్లా బందరు) గీతాకౌముది తృతీయ భాగములో ప్రకటించియున్నారు.

చాతుర్వర్ణ్యవ్యవస్థను గురించి ప్రపంచ ఖ్యాతిగల పెద్దల అభిప్రాయములు.

1 కోయాజీ జహాంగారు M. A. Phd. అను పార్సీ జాతి ఆయన మన ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఆర్థికశాస్త్ర ప్రొఫెసరుగా ఉండి బందరు నోబుల్ కళాశాలలో ఒకసారి ఉపన్యసిస్తూ వర్ణాశ్రమ వ్యవస్థను గురించి ఇలా చెప్పారు. వర్ణాశ్రమవ్యవస్థ ప్రపంచమునకు మహోపకారము చేసినది. ప్రస్తుతము దానిలో లోపములున్నను ఆ లోపములను నివరించుకొనవలెనేగాని ఆ వ్యవస్థను నశింపజేయరాదు.

2. సర్ జార్జిబర్ డేవుడ్ :- వర్ణాశ్రమవ్యవస్థ హిందూ దేశమునకు సన్నిధివంటిది. అదిపోయిన యెడల హిందూ దేశము నశించును.

3. డాక్టరు విల్‌డ్యూరెంటి :-

వర్ణాశ్రమవ్యవస్థ హిందూదేశములోని ప్రజల జీవితములో స్థిరత్వమును, శాంతిని, తృప్తిని, భద్రతను ఇచ్చి నైతికముగను సాంఘికముగను, వైజ్ఞానికముగనురక్షించినది

4. సర్ హెన్రీకాటన్ :-

వర్ణాశ్రమవ్యవస్థ ప్రజలకు స్థిరమైన జీవనపద్ధతిని, సాంఘిక స్థిరత్వమును, సమకూర్చినది. కనుక దానిని అభ్యున్నతి అను మిషతో పోగొట్టుకొనగూడదు. దీనిని పోగొట్టుకొని అభ్యున్నతి పొందినామనుకొనుటకంటే అట్టి అభ్యున్నతిని లేకుండగనే దీనిని ఉంచుకొనుటమంచిది.

5. అగస్టెరోంటి :- వర్ణాశ్రమవ్యవస్థ దేశమునకు రాజకీయముగా స్థిరత్వమును, వ్యక్తిగతంగా నీతినికలుగచేసినది.

6. ప్రొఫెసర్ హట్టన్ :- వర్ణాశ్రమవ్యవస్థ దేశమునకు పూర్ణత్వమును, స్థిరత్వమును చేకూర్చినది. వివాహాది విషయములలో మంచి కట్టుబాట్లను పెట్టి నీతిని, ఆరోగ్యమును, సుఖమును, శాంతిని కలుగచేసినది.

7. అబిడూబాయ్ - వర్ణాశ్రమ వ్యవస్థ అనునది హైందవ రాజ్యాంగ విభాగములో పరమ సౌఖ్యదాయక

Scanned with CamScanner

మైనదనిన్నీ, ఉత్తమమైనది అయియున్నది. అది ఉండుట చేతనే హిందూదేశము అనేకములైన యితర దేశస్థుల దాడులకు గురియైనను తన సంస్కృతిని కోల్పోలేదు.

8. సిడ్నిలో :- చాతుర్వర్ణ్యవ్యవస్థ హిందూదేశములోని ప్రజల జీవిత స్థిరత్వమునకు, తృప్తికి కారణమై, రాజకీయముగ ఎన్ని ఇక్కట్లు వచ్చినను హైందవ ప్రత్యేకతను గొప్పతనమును నిలిపినది.

9. జితేంద్రనాథభట్టాచార్య :-

చాతుర్వర్ణ్య వ్యవస్థ అనునది హిందూదేశములోని విభిన్నజాతులను, ఒక్కత్రాటిమీద నడపగలిగి వారి ఐక్యతకు కారణమైనది. సాంఘికముగా ఏదో ఉత్తమస్థితి వచ్చునను భావముతో అనాదినుంచి స్థిరముగానున్న దీనిని వదలుకొనుట మంచిదికాదు.

10. ప్రొఫెసరు దుర్కాల్ -

చాతుర్వర్ణ్య వ్యవస్థ అనునది సహజమైనదనిన్నీ వైజ్ఞానిక ఆధ్యాత్మిక సూత్రాలమీద ఆధారపడినదనిన్నీ అయియున్నది. అది జన్మమీద ఆధారపడుటచేత పరస్పర కలహములకు అవకాశము లేకుండగచేసి తృప్తిని చేకూర్చగల్గి దేశమునంతను ఒక పెద్ద కుటుంబముగా చేయ సమర్థమైనది.

11. మహాత్మాగాంధి :-

ఎవరు ఏజాతిలో పుట్టినారో వారు ఆజాతి వృత్తులను ధర్మములనే ఆచరించవలెను. అని చాతుర్వర్ణ్యవ్యవస్థ జన్మమీాగనే ఆధారపడినది. దీనిని ఇతరులెవరూ తెచ్చి పెట్టలేదు. భూమ్యాకర్షణ ధర్మమువలె అది ప్రకృతిలో సహజముగానున్న సనాతన ధర్మము. మార్చుటకు వీలు లేనిది. హిందూమతము ప్రపంచమునకు ఒసంగిన ఉత్కృష్ట మైన వ్యవస్థ ఈ వర్ణాశ్రమ వ్యవస్థయే. సంస్థలోని లోప ములు సవరింపవలెనే గాని దానిని నశింపచేయరాదు.

12. మద్రాసురాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ్ గారు వర్ణాశ్రమ వ్యవస్థ సృష్టిలో సహజముగా ఉన్న విభాగము కనుక దానిని తీసివేయుటకాదు. దానిని ఉంచియే పరస్పర ద్వేషములు లేకుండగ ప్రేమభావముతో మెలగుచూ లోక కళ్యాణమునకు తోడ్పడవలెను.

## హిందూమతమును రక్షించినవారు

1) గౌతముడు 2) జాబాలి 3) వాల్మీకి 4) వ్యాసుడు 5) వామదేవుడు 6) కపిలుడు 7) కణాదుడు 8) శంకరా చార్యులు 9) రామానుజులు 10) మధ్వాచార్యులు 11) భక్తాంబరీషుడు 12) హరిశ్చంద్రుడు 13) దానకర్ణుడు 14) నారదుడు 15) సీత 16) అనసూయ 17) రామకృష్ణ పరమహంస 18) వివేకానందస్వామి మొదలగు వారు.

Scanned with CamScanner

హిందూధర్మ సాధనలచే భగవత్సాక్షాత్కారము పొందినవారు త్యాగరాజు, బమ్మెరపోతన, సమర్థ రామదాసు తులసీదాసు మొదలగువారు.

రామదాసు దెబ్బలు తినుచున్నపుడు మహమ్మదీయ ప్రభువైన తానీషాకు క్రీ॥ శ॥ 1670లో శ్రీరామలక్ష్మణులు దర్శనమిచ్చి ఆరులక్షల బంగారునాణెములను ఎదుట రాశిగా పోసి సొమ్ము ముట్టినట్లు రశీదు పుచ్చుకొనియున్నారు. ఆ రశీదు నేటికిని భద్రపరచబడియున్నట్లు తెలియుచున్నది. క్రీ॥ శ॥ 1677 సం॥రంలో మహమ్మదీయులు శ్రీశైలక్షేత్రముపై దండయాత్ర సాగించినపుడు పరాశక్తియగు భ్రమరాంబాదేవి శివాజీకి సాక్షాత్కరించి ఖడ్గమిచ్చి దుష్టశక్తులను పారద్రోలెను. ఇది చరిత్రప్రసిద్ధము.

క్రీ॥ శ॥ 1847 సం॥రములో ప్రారంభమై 1857 సం॥రములో ధవిళేశ్వరమువద్ద గోదావరి ఆనకట్టనిర్మాణమయ్యెను పూర్తి అయిన సం॥రమే గోదావరికి విపరీతమైన వరదలు వచ్చి ఆనకట్ట తెగిపోవునేమోయని భయపడుచున్న ఆనకట్ట నిర్మాతయగు కెప్టెన్ - కాటను అను ఆంగ్లేయ ఇంజనీరుకు అర్ధరాత్రివేళ శ్రీ రామలక్ష్మణులు ధనుర్ధరులై దర్శనమిచ్చిరట. ఆనకట్టకు ప్రమాదము తప్పుటచే కాటనుదొర హిందూ సంస్కృతికి జోహారులు అర్పించెను. అని పెద్దల వలన వినియున్నాను.

హిందూమతమునకు ప్రతిరూపమే దేవాలయము. హిందూమతస్థులకును దేవాలయములకును అవినాభావసంబం

Scanned with CamScanner

ధముగలదు. కాశీ, శ్రీశైలము, తిరుమల - తిరుపతి, శ్రీరంగము మొ॥ దేవాలయములు ఆచార్య పీఠములై హిందూమత రక్షణకు శాఖోపశాఖలు వెలయింపజేసినవి. తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రత్యక్షమహిమాదులు హేతువాద తార్కికులకుగాని, నాస్తికులకుగాని అందక ఊహాతీతములై నిత్యనూతనాధ్యాత్మిక చైతన్యవిలసితములై యున్నవి ప్రాచీన మహర్షులు తమతమ తపశ్శక్తిని ధారపోసి హిందూమతమును దేవాలయముగా రూపొందించియుండిరి.

చైనా, కంబోడియా, థాయిలాండు, మలయా, సుమిత్రా, ఫిలిప్పిన్, జపాను దక్షిణ అమెరికా, ఇరాన్ మొదలగు విదేశములలో హిందూ సంస్కృతి నేటికిని చెక్కుచెదరక యున్నది. చంపా ద్వీపములోగల దేవాలయ శాసనములందు, శివ, విష్ణు, బ్రహ్మ, మహేశ్వర, మహాదేవ, పశుపతి, దేవలింగేశ్వర, ధర్మలింగేశ్వరాది హిందూ దేవతల పేర్లు చెక్కబడియున్నవి. అమెరికాయందలి పిట్సుబర్గులో శ్రీ వేంకటేశ్వరస్వామి మొదలగు దేవాలయములు ఉండుట జగత్ప్రసిద్ధము.

శ్రీ మహావిష్ణువే కలియుగమున శ్రీ వేంకటేశ్వరస్వామిగా అవతరించినట్లు మహాత్ములిట్లు ప్రశంసించిరి.

శ్లో॥ యోఽసౌ దేవోభువి వర్తతే కలియుగే వైకుంఠలోకస్థితః
భక్తానాం పరిపాలనాయ సతతం కారుణ్యవారాన్నిధిః

శ్రీ శేషాఖ్య మహేంద్రమస్తకమణిః
భక్తైక చింతామణిః ।
శ్రీమద్వేంకట భూధరేంద్ర రమణః
కుర్యాద్ధరిః మంగళం ।

భావము.

వైకుంఠ లోకాధిపతియగు శ్రీ మహావిష్ణువు భక్తులను రక్షించుటకై కలియుగమున శ్రీ శేషాచలమందు వేంకటేశ్వర నామముతో వెలసియున్నాడు. అట్టి శ్రీ మహావిష్ణువు సకల మంగళములను అనుగ్రహించుగాక ।

తిరుమలేశుని ప్రత్యక్ష మహిమలు జగత్ప్రసిద్ధములు. శ్రీ మహావిష్ణువు హిందూశబ్దవాచ్యుడు. కావున

హిందువు — జగద్గురువు
హిందూమతము — ప్రత్యక్ష దైవము.

## గమనిక

వేదభాషలు, నిత్యజీవితము, సాహిత్యము, సంగీతము కళలు, శిల్పము, పూజామందిరములు, దేవాలయములు, వేదవాఙ్మయము, రామాయణము, భారతము, భాగవతము భగవద్గీతాదులు, అష్టాదశపురాణములు మత ప్రాతిపదిక మీదనే ఆచంద్రతారార్కంగా నిల్చియున్నవి.

శ్రీరాముని దుష్టునిగాను, రావణుని ఉత్తమునిగాను చిత్రించి ప్రచురింపబడిన **రావణకావ్యముపై** సుప్రీంకోర్టు డివిజనుబెంచి న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా 25 ఆగష్టు

1958 సం॥రం తేదీని తీర్పు చెప్పుచు ఇండియన్ పీనల్ కోడ్ 295 సెక్షను ప్రకారము గ్రంథకర్త శిక్షార్హుడని వ్రాసియున్నారు. (27 ఆగస్టు 1958 - ఆంధ్రపత్రిక)

295 సెక్షను వివరాలు :- ఒక వర్గమువారి మత విశ్వాసాలను అవమానించే ఉద్దేశముతో ఆవర్గంవారు పవిత్రంగా భావించిన వస్తువునుగాని, పూజాస్థలమునుగాని విధ్వంసంచేసే వ్యక్తికి అలాంటి పవిత్రస్థల విధ్వంసనం అపవిత్రం చేయడం, ఆ వర్గంవారి మతవిశ్వాసానికి అవమానకరం - హానికరం - అని భావిస్తున్నారన్న సంగతి తెలిసికొని ప్రవర్తించే వ్యక్తికి - రెండు సంవత్సరాలవరకు ఖైదుశిక్షగాని, జరిమానాగాని, లేక రెండునుగాని విధించవచ్చును.

17-1-1977 తేదీని తీర్పు యిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అజిత్ నాథ్ రే ఇట్లు వ్రాసారు.

మరొకరి మతస్థుని తన మతంలోకి మార్చే హక్కు భారత రాజ్యాంగ ప్రకారం ఏవ్యక్తికీన్నీ లేదు.

క్రీ॥ శ॥ 1565 సం॥రంలో హరిహరరాయులు బుక్కరాయలు ఢిల్లీ నవాబుల సేనలో బలాత్కారముగా మహమ్మదీయ మతస్థులుగా మార్చబడ్డారు. విద్యారణ్యస్వామి వారిని హిందువులుగ మార్చి విజయనగర సామ్రాజ్యమును స్థాపించి హిందూమతమును రక్షించెను.

కావున ప్రతి భారతీయుడును హిందూమతమును రక్షించుకొనుటయేకాక హిందూమతమును స్వీకరించదలచిన మతాంతరులనుగూడ ఆదరించుట ముఖ్యకర్తవ్యము.

జై హింద్

[illegible]

# హిందూ ధర్మప్రచారక కేంద్రము

## దువ్వ P. O. తణుకు తాలూకా, ప॥ గో॥ జిల్లా,

## లింగాల సూర్యనారాయణ రచనలు.

1. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి చరిత్ర
2. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధామృతము (సగుణోపాసన)
3. శ్రీరామ దర్శనము.

పై మూడుగ్రంథములను హైదరాబాదు ఎండోమెంట్సు కమీషనరువారు 22-8-1977 తేదీని అప్రూవుచేయించి ఆంధ్రదేశమందలి అన్ని దేవస్థాన గ్రంథాలయముల కును ఆర్డర్లు ఇప్పించియున్నారు.

4. ముక్తికాంత చరిత్ర (శ్రీ రాజరాజేశ్వరీదేవి ప్రత్యక్షమహిమలు)
5. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి పూజావిధానము
6. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి సుప్రభాతము
7. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి స్తవరాజము
8. శ్రీ విశ్వనాథావధూత స్తుతి మరియు శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి దివ్యలీలాతరంగిణి
9. విశ్వనాథావధూత స్వామి పూజావిధానము
10. నిర్గుణోపాసన
11. నిత్యప్రార్థన (అనుభూతులతో కూడినది)
12. శ్రీ సీతారామ సాక్షాత్కారము
13. శ్రీ రాజరాజేశ్వరీ ప్రార్థన

Scanned with CamScanner

14. మా గురుదేవుడు
(శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి విశిష్టత)
15. శ్రీ వేణుగోపాలస్వామి చరిత్ర
16. శ్రీ నాగేశ్వరస్వామి చరిత్ర
17. శ్రీ నాగేశ్వరస్వామి దండకము
18. శ్రీ పార్వతీ స్తవరాజము
19. శ్రీ దానేశ్వరి అమ్మవారి చరిత్ర
20. శ్రీ దానేశ్వరీ పూజా విధానము
21. హిందువు - జగద్గురువు
(హిందూమతము - ప్రత్యక్షదైవము)
22. హిందువుల పునర్జన్మ సిద్ధాంతము
23. సీత - జగన్మాత
24. కౌసల్యా పరిణయము
25. మారుతి మహిమ



ఉత్తర ప్రత్యుత్తరములకు
హిందూ ధర్మప్రచారక, ఉభయభాషా ప్రవీణ,
లింగాల సూర్యనారాయణ,
దేవస్థాన పండితుడు,
దువ్వ P. O. పశ్చిమగోదావరిజిల్లా Pin-534 156

శ్రీ వేంకటేశ్వర - తణుకు

Scanned with CamScanner